ప్రజాశక్తి

Vol. 2, no. 35

(Feb. 7, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 35

(Feb. 7, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 7—2—47 శుక్రవారం [సంచిక 35

"జనశక్తి" పత్రిక

రు. 1000 లు ధరావతు కట్టాలని ప్రభుత్వం తాఖీదు

మదరాసు, ఫిబ్రవరి 6

తమిళంలో నడుపబడుతున్న కమ్యూనిస్టు వారపత్రిక "జనశక్తి" ప్రచురణకర్త పి. రామమూర్తిగారికి ప్రభుత్వం ఒక తాఖీదు నంపింది. రు. 1000 లు ధరావతును ఫిబ్రవరి 12 తేదీలోగా కట్టాలని అందులో ఉంది.

కామ్రేడ్ పి. రామమూర్తి ప్రభుత్వ నిర్బంధంలో తిరుచునాపల్లి జైల్లో డిటెన్యూగా ఉన్నారు.

కొచ్చిన్ జైళ్లలో నిర్బంధాలు

తిరుచూర్, ఫిబ్రవరి 6

కాంగ్రెస్ సోషలిస్టు మత్తై మంజూరాన్ యిలా ప్రకటిస్తున్నారు:

"నన్ను అరెస్టు చేసినప్పటినుండి, జైల్లో ఒక కొట్టులో బంధించి ఉంచారు. సామాన్యంగా రాజకీయ ఖైదీలకిచ్చే ఏ సౌకర్యమూ ఇవ్వలేదు.

"జైలు అధికారుల ప్రవర్తనకు అసమ్మతి తెల్పుతూ నేను నిరశన వ్రతం చేశాను".

ఈయనను నిన్న అధికారులు జైలునుండి విడుదల చేశారు.

ప్రభుత్వ సరిహద్దు విధానం త్వరలో మారగలదని నెహ్రూ

లీగ్ నిరసన తీర్మానం ఓటమి-ఢిల్లీ అసెంబ్లీ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

ఈరోజు కేంద్రశాసనసభలో నవాబ్ సిద్దికాలీఖాన్ ఒక నిరసన తీర్మానం ప్రవేశపెట్టాడు. సరిహద్దులోని కొండజాతి ప్రాంతంలోని హజారాజిల్లాపై జరిమానా విధించడం, పూచీకత్తు ఖైదీలను పట్టుకోవడాన్ని ఆ తీర్మానం ఖండిస్తున్నది. సిద్దికాలీఖాన్ ఇలా ఉపన్యసించాడు:

"ఇందులో మతసంబంధమైనదేమీ లేదు. ఎందరో కొండజాతి ప్రజల ధన ప్రాణనష్టం జరిగింది. ఇందులో హిందువులు, ముస్లింలు ఉన్నారు. కొండజాతివారు ఇతర ప్రజల ఆస్తిపాస్తులపై దాడిచెయ్యకుండా తగిన చర్యలు తీసుకోవలసిందే.

"అయినప్పటికీ భారతప్రభుత్వ విదేశాంగశాఖ రాక్షసంగా కఠోరశిక్షలు విధిస్తున్నది. అసలీతగాదా ఎందుకు వచ్చిందో మేము విచారించాము. కొన్ని జీవితావసర వస్తువులు కొండజాతివారికి అమ్మకుండా దొంగవర్తకులు విపరీతంగా లాభాలు కొడుతున్నారు. ఈ అపోకకార్యాలను ప్రభుత్వం గమనించక దలప్రయోగానికి పూనుకున్నది. వారిమీద విధించిన జరిమానాలు చాల విపరీతంగా ఉన్నవి. ఇతరులకు సత్ప్రవర్తన నేర్పుతామంటూ, హింసించడం, చంపడం ఈ ప్రభుత్వాశయాలకు విరుద్ధమైనది."

గనీఖాన్ వ్యతిరేకత

ఖాన్ అబ్దుల్ గనీఖాన్ ఇలా అన్నాడు: "సరిహద్దురాష్ట్రంలో మేము శాంతిని నెలకొల్పాము. బెంగాలు బీహారుమిత్రులు వివిధమైన కార్యంలో మేము సఫలులయ్యాము.

"హజారాజిల్లాలోని గ్రామాలనే నాశనం చేసినవారికి శిక్ష వేయడం రాక్షస చర్య కాదు. పూచీకత్తు ఖైదీలను పట్టుకోవడం ఉద్దేశాన్నిబట్టి మంచో చెడ్డో అవుతుంది. ప్రజలకు రక్షణ ఇవ్వలేని ప్రభుత్వం పగిలిపోయిన లాంపు వంటిది.

"సోదర ప్రజలు పరస్పరం చంపుకోవడాన్ని నావంటి వతాను సహించలేదు. సిద్దికాలీఖాన్ పాకిస్తాన్‌వాది. వారి పాకిస్తాన్ ప్రాంతంలో అల్పసంఖ్యాకులను లక్షలమందిని పూచీకత్తుఖైదీలుగా ఉపయోగించారు. మరి ఇప్పుడు ప్రభుత్వ చర్యను మహా ఘోరమంటున్నారు. ఈ నిరసన తీర్మానం కేవలం రాజకీయ ఖూనీలను శాంతపేర బలపరుస్తున్నది."

ఇంకేదీ తోచక ఇలా చేశామని నెహ్రూ ప్రకటన

పండిత నెహ్రూ ఇలా తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ మాట్లాడాడు:

"ప్రభుత్వంలో ఎన్నిలోపాలున్నా శాంతిని మాత్రం నెలకొల్పింది. కొండజాతి ప్రజలపై విమానదాడులు చేయాలన్న ప్రతిపాదనను మేమెంతో ఆలోచించి, అది మంచిది కాదని నిర్ణయించుకున్నాము. అందుకని ఈ జరిమానాలు, పూచీకత్తుఖైదీలను పట్టుకోవడం శిక్షగా విధించాము.

"పూచీకత్తు ఖైదీలను కొండజాతులవారు దినమూ పట్టుకుంటూనే ఉన్నారు. ఈ పరిస్థితిలో ప్రభుత్వంకూడ కొందరిని ఇలా పట్టి ఉంచడం అలవాటుంది. నేను ఈ పద్ధతిని మాత్రం అపమని ఉద్యోగులతో చెబితే చాలదు. మరో మార్గం చూపెట్టవలసి ఉంటుంది. ఇలా చెప్పలేనప్పుడు పూచీకత్తు ఖైదీలను పట్టుకోవడం రాక్షసచర్య కాదు.

"రెండుమూడు రోజులు కొండజాతి దాడులలో ఎన్నో ఖూనీలు, లూటీలు జరిగాయి. కాని ప్రభుత్వం చర్య తీసుకున్న తర్వాత ఈ దాడులు ఆగిపోయ్యాయి. ప్రభుత్వసేనలు పెట్టిన షరతులను వెంటనే కొండజాతి ప్రజలు అంగీకరించారు. దబ్బుకూడ వెంటనే కట్టారు. ఇందువల్ల ఎక్కువ రక్తపాతం లేకుండానే శాంతి ఏర్పడింది".

తర్వాత దాడి వివరాలను నెహ్రూ వివరించి ఇలా అన్నాడు:

ఏదో ఒక విధానం నిర్ణయించాలి

"సరిహద్దు విధానంపై చాల చర్చలు సాగుతున్నవి. ఎన్నో అపోహలు కొందరు కల్పిస్తున్నారు. మాకు రెండే మార్గాలున్నవి. మేము అనుసరిస్తున్న విధానం మీకు సరిపడకపోతే, మా విధానమైనా మార్చుకోవాలి. లేదా రాజీనామానైనా ఇవ్వాలి. ఇకమీద మేమేలాంటి విధానం అవలంబించాలో తెలపమని మీ వద్దకు వస్తాము.

"అసలు సరిహద్దువిధానం పెద్ద సమస్య. దానిగూర్చి నాకు చాల భావాలున్నవి. వాటని వేరుగా ఆలోచించాలి. రాజ్యాంగసభలోను, సలహా ఉపసంఘంలోను ఏర్పడే పరిస్థితుల మీద ఆవిధాననిర్మాణం ఆధారపడివుంటుంది.

బాధ్యతంతా నాదే

"సరిహద్దులో జరిగే ఈ వ్యవహారాలన్నిటికి నేనే బాధ్యుడను. నేను ఇప్పుడున్న ఉద్యోగుల పద్ధతులతోనే మెలగవలసివుంది. అవన్నీ ఇంకా మారలేదు. నూరేళ్ళనుండి ఈ ఉద్యోగ వర్గమూ, పాలనా పద్ధతి అదో విధంగా తయారయి ఉన్నాయి. ఆ పద్ధతి నాకు నచ్చడం లేదు.

పాతపద్ధతి పనికిరాదు

"పాతపద్ధతి విఫలమయిందా సఫలమయిందా అనే చర్చ పనిలేదు. కాని అది నేటి పరిస్థితులకు సరిపడదనిమాత్రం చెబుతున్నాను. కాబట్టి ఇప్పుడున్న ఉద్యోగులతో ఎంతవరకు కొత్తవిధానాలను అవలంబించగలమనే పెద్ద సమస్య మనముందున్నది. వెంటనే కొత్త విధానం అవలంబించకుండా రాజ్యాంగసభ వ్యవహారాల పరిణామంకోసం చూస్తున్నాము. పెద్దమార్పులు జరిగేముందు ఈసభ అభిప్రాయాలను తెలుసుకుంటాము."

నెహ్రూకు ముందు సర్దార్ మంగళసింగ్ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ మాట్లాడాడు.

మౌలానా జఫరుల్లాఖాన్ మాట్లాడుతూ, ఇవన్నిటికీ నివారణోపాయం పాకిస్తాన్ ఒక్కటేనని, అదెలాగూ తప్పక వస్తుందని అన్నారు.

దొంగవర్తకులనే దోచారు

డాక్టర్ జియాఉద్దీన్ మాట్లాడుతూ: "హజారాజిల్లాలో కొండజాతివారు, కేవలం దొంగవర్తకులను, వడ్డీవ్యాపారులనుమాత్రమే దోచారు. ఇది కేవలం ఆర్థికమైనదే. పూచీకత్తు ఖైదీలను పట్టుకోవడంతో యీ సమస్య పరిష్కారం కాదు. వారిని వదిలివేసి, కొండజాతి నాయకులతో రాయబారాలు నడపాలి" అన్నాడు.

ఖ్వాజానజీముద్దీన్ ఇలా అన్నారు: "ఇపుడున్న ప్రభుత్వం పూర్వపు ఉద్యోగుల ప్రభుత్వంలాగా పని చేయరాదు. సరిహద్దులో పూర్వపు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని యిన్నాళ్ళూ కాంగ్రెసు సభ్యులు ఆక్షేపించేవారు. ఇప్పుడు వారే ఈవిధానం అవలంబిస్తున్నారు."

ఇంతలో కొంతవివాదం, కలకలం బయలుదేరింది. చర్చను అపమని ప్రతిపాదన జరిగింది. చర్చకు సమాధానమివ్వమని కోరగా సిద్దికాలీఖాన్ నిరాకరించాడు.

తీర్మానాన్ని వోటుకుపెట్టగా 64 వ్యతిరేకంగా, 18 అనుకూలంగా వోటుచేశారు. తీర్మానం ఓడిపోయింది.

విదేశ రాయబారశాఖ ఏర్పాటు

విదేశ రాయబారశాఖగూర్చి పండిత నెహ్రూ ప్రశ్నోత్తరాల సమయంలో ఇలా అన్నాడు:

"ఇప్పటివరకు కొంత అనుభవమున్నవారినే ఈ శాఖకు తీసుకుంటున్నాము. ఈశాఖలో చేరగోరే ఐ. సి. యస్. ఉద్యోగులను శిఫారసు చేయమని మేము రాష్ట్ర ప్రభుత్వాలను కోరాము.

"వీరి తర్వాత, ప్రజలలోనుండికూడ కొన్ని ముఖ్యాంశాలలో పరిజ్ఞానమున్నవారిని తీసుకుంటాము."

దక్షిణాఫ్రికా సత్యాగ్రహం ఇంకాసాగుతూనే ఉంది

నెహ్రూ ఇంకొక ప్రశ్నకు సమాధానమిచ్చాడు.

"మిత్రరాజ్యసమితి నిర్ణయం తర్వాత, దక్షిణాఫ్రికా భారతీయుల పోరాటం గూర్చి ప్రభుత్వమేమీ చర్యతీసుకోలేదు. మిత్రరాజ్యసమితి నిర్ణయం ప్రకారం, దక్షిణాఫ్రికా ప్రభుత్వం భారతీయుల కష్టాలను తొలగించాలి.

"ఇంకా దక్షిణాఫ్రికాలో భారతీయులు సత్యాగ్రహం సాగిస్తున్నారు. అవసరమైనప్పుడు తగినచర్య తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది."

వీట్-నాం ప్రజలపై భారతీయులకున్న సానుభూతి తమకు తెలుసుననీ, తమకు కూడ అదేసానుభూతి ఉన్నదని నెహ్రూ అన్నాడు. వీట్-నాంలో పోరాటంలో త్వరలో అంతమవుతుందని ఆశిస్తున్నానని అన్నాడు.

తూర్పు ఆఫ్రికా భారతీయ సమస్యను మిత్రరాజ్య సమితికి పంపుతారు

తూర్పు ఆఫ్రికా భారతీయ సమస్యపై పండిత నెహ్రూ ఇలా అన్నాడు:

"కెన్యాలో భారతీయులపై కొన్ని నిషేధాలున్నవి. వీని విషయమై మేమే చర్య తీసుకోలేదు. భారతీయుల ప్రవేశాన్ని నిషేధిస్తూ కూడ తూర్పుఆఫ్రికా ప్రభుత్వం బిల్లులు పెడుతున్నది. అక్కడికి భారత ప్రతినిధులను పంపాము. వారి నివేదికను పరిశీలిస్తున్నాము.

"తూర్పు ఆఫ్రికా భారతీయ సమస్యను మిత్రరాజ్యసమితముందు ఉంచేందుకు ఆలోచిస్తున్నాము."

మలయాకు నిపుణులైన కార్మికులను వెళ్ళరాదని నిషేధించామని, మిగతా వారిని ఆపడం అవసరమని భావించడంలేదని నెహ్రూ మరొక ప్రశ్నకు జవాబిచ్చాడు.

కొత్తమంత్రి నియామకం

మదరాసు ప్రభుత్వ ప్రకటన

మదరాసు, ఫిబ్రవరి 6

శ్రీ బిక్కిన వెంకటరత్నంగారిని, బిక్కిన వీరాస్వామిగారిస్థానే అటవీశాఖ – చేపలశాఖకు మంత్రిగా నియమిస్తూ ప్రభుత్వం ప్రకటన చేసింది.

ఈ రోజు వెంకటరత్నంగారు పదవీ స్వీకారం చేశారు.

కలకత్తాలో $3\frac{1}{2}$ లక్షల సర్వవ్యాపిత సమ్మె

నిర్బంధ విధానంపట్ల నిరసన

కలకత్తా, ఫిబ్రవరి 5

వీట్-నామ్ దినోత్సవ సందర్భంలో పోలీసుల కాల్పులకు, 144 వ సెక్షన్ యింకా కలకత్తాలో అమలులో వున్నందుకు అసమ్మతిగా ఈవేళ కలకత్తాలో సర్వవ్యాపిత సమ్మె జరిగింది ఈసమ్మె ఎట్టిఘటనలు లేకుండ శాంతియుతంగా జరిగింది. జిల్లా ముఖ్యపట్టణాలలోకూడ కొన్నిచోట్ల సమ్మెలు జరిగాయి.

అలిండియా ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒక ప్రకటన చేస్తూ, 3 లక్షల మంది కార్మికులు, 50 వేల మంది విద్యార్థులు సమ్మెలో పాల్గొన్నారని తెలియజేశాడు. సంపూర్ణంగా అహింసాత్మకంగా సమ్మె జరిగిందని, ఎక్కడా వలంటీర్లను నియమించలేదని, పికెటింగ్ జరగలేదని, ఇచ్ఛాపూర్వకంగానే హర్తాల్ చేశారనీ మృణాలకాంతి బోస్ చెప్పాడు.

బెంగాల్ రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి అబ్దుల్ మోమిన్ ఇలా ప్రకటించాడు: "కాంగ్రెస్ లీగ్ నాయకులు కొందరు పూర్తిగా వ్యతిరేకించినప్పటికీ, పికెటింగు జరగకపోయినప్పటికీ సర్వవ్యాపిత సమ్మె అమోఘవిజయాన్ని బడసింది.

"సమ్మె మూలాన మతకలహాలు చెలరేగుతాయనే బెంగాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలిబుచ్చిన భయాలను సర్వవ్యాపిత సమ్మె పటాపంచలు చేసింది. 144 సెక్షనుకు వ్యతిరేకంగా, వీట్-నామ్ దినోత్సవాన [illegible] దురంతాలకు వ్యతిరేకంగా సా[illegible] ఎలా ఐక్యం కాగలిగారనే విశ్వాసం లేనివారికి [illegible] తుంది."

వెల్లూర్ డిటెన్యూల నిరశన వ్రతం

మామూలు నేరస్థులవలె చూస్తున్నందుకు

మద్రాస్, ఫిబ్రవరి 4

తమిళనాడు కమ్యూనిస్టు కమిటీ తరపున కామ్రేడ్ యస్. పార్థసారధిగారు యిలా ప్రకటించుతున్నారు:

"వెల్లూర్ జైలులో వున్న 120 మంది డిటెన్యూలను మామూలు కాన్విక్టు ఖైదీలుగా చూస్తున్నారనీ; జైలు అధికారులకు, ప్రధానికి జైళ్ళ మంత్రికి ఎన్నిసార్లు ఈవిషయ తెలియపరచినా లాభంలేకపోయినందున, అందుచే అసమ్మతి సూచకంగా ఫిబ్రవరి 3 వ తేదీన డిటెన్యూలందరూ ఒకరోజు నిరశనవ్రతం పూనారనీ, తెలియవచ్చింది.

డిటెన్యూల భార్య[illegible] బంధువులు ఖైదీల[illegible] వీలుకల్పించాల[illegible] తిరుచునాపల్లి [illegible] డిటెన్యూ[illegible] సంగతి తెలియజేశాడు.

రాజకీయ ఖైదీలుగా చూడవలసిందని ఉత్తర్వు లిచ్చాము

ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 6

ఆర్డినెన్సు క్రింద అరెస్టు చేయబడిన కమ్యూనిస్టులకు రాజకీయ ఖైదీలకిచ్చే సౌకర్యాలీయాలని జిల్లా అధికారులకు, జైలు సూపరెంటెండెంటులకు తాము ఉత్తరువులు పంపినట్లు ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తోంది.

డిటెన్యూలకు ఇంటర్వ్యూ లివ్వాలని వైద్యనాథయ్యర్

అసెంబ్లీ పార్టీ సమావేశం

మదరాసు, ఫిబ్రవరి 6

నిన్నరాత్రి అసెంబ్లీపార్టీ సమావేశమైంది. మదరాసు ఆర్డినెన్సు క్రింద అరెస్టయిన ఖైదీలను ప్రత్యేక తరగతికి చెందిన రాజకీయ ఖైదీలనుగా చూడవలెనని వైద్యనాథయ్యర్ కోరాడు. అలాగే చేస్తానని ప్రధాని వాగ్దానమిచ్చినట్లు తెలుస్తున్నది.

వస్త్రవిధానచ[illegible]

ప్రభుత్వ వస్త్రవిధానంపై[illegible] లేదు. ఇప్పుడు మదరాసు, [illegible] మధ్య నడుస్తున్న ఉత్తర[illegible] సంగతి తేలేవరకు ఈ చర్చ తర[illegible]

స్త్రీల ఆస్తిహక్కు బిల్లు[illegible]రట. జరిగింది. 1937 ఏప్రిల్‌నుంచి అర్చ[illegible] వర్తించాలన్న సవరణకు న్యాయశా[illegible] ఏదో చట్టానికి సంబంధించిన [illegible] ఉన్నాయన్నారు. సభ్యులు సవరణ[illegible]ఖంగా ఉన్నట్లు కనిపించింది.

ఆర్డినెన్సు బిల్లు

ఆర్డినెన్సు స్థానంలో పెట్టనున్న తయారయిందట. పార్టీకి ప్రధాని యి[illegible] హామీకి అనుగుణంగా ప్రధాని కొ[illegible] ౘద్దుబాట్లు చేయించవలసివున్నదట.

ఫ్రెంచి అధికారులకు పారచూట్లను అమ్మలేదట

ఢిల్లీ అధికారవర్గాల ఖండన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

భారత ప్రభుత్వపు దేశరక్షణశాఖకు చెందిన బ్రిటిష్ మిలిటరీ అధికారులు, వీట్-నామ్‌పై యుద్ధం సాగిస్తున్న ఫ్రెంచి మిలిటరీ అధికారులకు అయిదువేల పారచూట్లను అమ్మారన్నవార్తను 'పీపుల్స్ ఏజ్' పత్రిక ఇటీవల ప్రకటించింది. ఆ వార్త నిజమని, పరిశోధనచేసి తెలుసుకున్న తరువాతనేదానిని ప్రకటిస్తున్నామన్నారు.

"ఈవార్తే నిజమయినట్లయితే వీట్-నామ్ స్వాతంత్ర్య పోరాటానికిది పెద్దదెబ్బ. అంతేకాదు-భారత ప్రజలకే అవమానకరము," అని ఇండియాలోని వీట్-నామ్ ప్రతినిధి మాతేంచు [illegible] ప్రకటనచేశాడు.

ఈవార్త నిరాధారమని ఢిల్లీలోని అధికారవర్గాలు వ్యాఖ్యానించారు.

కాంగ్రెసు పాలనలో కూడా ప్రజల కడగండ్లు తీరలేదు

రాష్ట్రమంతటా జీవితావసర వస్తువుల కొరత

బందరు, ఫిబ్రవరి 3

బందరులో ఈరోజున అదీ ఇదీ అనే విచక్షణ లేకుండా వస్తువుల ధరలన్నీ విపరీతంగా పెరిగాయి; కిరసనాయిలు కంట్రోలు ధర అయిదు అణాలు, కాని కొట్ల దుకాణదార్లు ... వరకు తీసికొంటున్నారు, కొబ్బరి ... అమ్ముతున్నారు. బెల్లం, ... నూనెకూడా దుకాణదార్లు చాలా హెచ్చు ధరలకు అమ్ముతున్నారు. అగ్గిపెట్టెలు ... సమయాలలో 0-1-6 ఇచ్చినా బయట పెట్టడం దుర్లభమవుతూంది.

ప్రభుత్వం శ్రద్ధ కలిగించుకొని జీవితావసర వస్తువులు కంట్రోలు ధరలకు ప్రజలకు అందేట్టు చూడాలని యం. శ్రీహరి రావుగారు వ్రాస్తున్నారు.

కొబ్బరి నూనె యేమయింది?

గంపలగూడెం, ఫిబ్రవరి 2

కొబ్బరి నూనెకు కంట్రోలు రాకపూర్వం ...

దొంగవ్యాపారికి జామీను

గుంటూరు, ఫిబ్రవరి 4

అరవపల్లి వెంకట్రావుగారు గుంటూరులో ప్రముఖ వర్తకుడు, మిల్లు యజమాని, కాంగ్రెసు వాది. దొంగవ్యాపారం చేశారనే ఆరోపణపై వీరిమీద షుమారు రెండు సంవత్సరముల పూర్వం కేసు పెట్టబడింది. 31-1-47 వ తేదీన కేసు షరావు అగుటచే మూడు నెలలు శిక్ష విధించబడింది. డిప్యూటీ కలెక్టరు తమ ప్రత్యేకాధికారాలను వినియోగించి ఈ దొంగ వ్యాపారస్తుని జామీనుపై విడుదల చేశారని డి. వి. అప్పారావుగారు వ్రాస్తున్నారు.

జరిమానా విధించబడిందని చింతపాటి రామమూర్తిగారు వ్రాస్తున్నారు.

గుంటూరుజూట్ మిల్ కార్మికుల కడగండ్లు

ఆంధ్ర కార్మికులకు విజ్ఞప్తి

కాకినాడ విద్యార్థుల విజయం

నిరాహారదీక్ష బూనిన ఉపాధ్యాయుల కోర్కెలను ప్రభుత్వం తీర్చాలి

జన్మభూమి తప్పుడు వ్రాతలు

జన్మభూమి క్షమాపణ చెప్పుకుంటుందా?

బట్టలు ఇయ్యరు

కొబ్బరినూనె మాయం చేశారు

ఈశనగ చెక్క గుడులచేయాలి

దొంగ వ్యాపారస్తునికి జరిమానా

బెల్లపు కోటినాద్రి.

టౌన్ కమ్యూనిస్టు కమిటీ, బెజవాడ.

ఈ ఆర్డినెన్సు ప్రజాస్వామిక సిద్ధాంతాలకు విరుద్ధం

నెల్లూరుజిల్లా కాంగ్రెసు కార్యదర్శి ప్రకటన

నెల్లూరు, ఫిబ్రవరి 1

నెల్లూరుజిల్లా కాంగ్రెసుసంఘ కార్యదర్శి పున్నేపల్లి హనుమంతరావుగారు ప్రకాశం ఆర్డినెన్సును ఖండించుతూ యిలా వ్రాస్తున్నారు:

"నేటి ఆర్డినెన్సు ప్రజాస్వామిక సిద్ధాంతాలకు విరుద్ధమైనది. కాబట్టి దీనిని వెంటనే ఉపసంహరించుకోగోరెదను."

వాదులనీ అభివృద్ధికర పద్ధతులకు చేయూత నిచ్చే నాయకులనీ ఆశించినారు కాని ప్రకాశంగారి ప్రధానత్వంలో బ్రిటిషు సామ్రాజ్యపద్ధతుల్లో జరిగే ఆర్డినెన్సుపరిపాలన జరుపుట చాల విచారకరము. ఇది ప్రతి యువక కాంగ్రెసువాది ఎదుర్కొనవలసిన విషయము. ఇది ఒక్క కమ్యూనిస్టుల ప్రచారమునే కాక కాంగ్రెసు విప్లవకర సంస్థగా నుండాలి అనే ప్రతికాంగ్రెసు తీవ్రవాదులను దెబ్బతీయుటకు జారీచేయబడిన ఆర్డినెన్సుగా కనబడుచున్నది. అదిగాక రాజకీయ భేదాభిప్రాయములను అణచుటకు ఫాసిస్టు పరిపాలన సాగించుటగా పరిగణించి ఎదుర్కొనవలెను. ఇది సైమనుకమీషనును ఎదుర్కొన్న ఆంధ్రకేసరి బ్రిటిషు గవర్నరు వలలో చిక్కుకొనక ఈ ఆర్డినెన్సును రద్దు చేయవలెనని కోరుచున్నాము.

విద్యార్థిసమ్మెల గురించి ప్రకాశంగారి ఆరోపణకు జవాబు

కాకినాడ, ఫిబ్రవరి 3

తూర్పు గోదావరిజిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ తల్లాప్రగడ సత్యనారాయణమూర్తిగారు ఇలా వ్రాస్తున్నారు:

ప్రధాని ప్రకాశంగారు తాము జారీచేసిన నిరంకుశ ఆర్డినెన్సును శాసనసభలో సమర్థించుకొంటూ ఆంధ్రదేశంలో విద్యార్థిసమ్మె...

రాష్ట్ర యువజన నాయకుల విజ్ఞప్తి

బెజవాడ, ఫిబ్రవరి 1

తాలూకా కాంగ్రెసు కార్యదర్శి

పంచాయతీబోర్డు అధ్యక్షుని ఖండన

పరుచూరు పంచాయతీబోర్డు తీర్మానం

కాంగ్రెసువాది ఖండన

వ్యవసాయ కూలీల విజయము

భూస్వామి మొండితనానికి పరాభవం

కౌలుదార్ల సమావేశం

కౌలుదారు, భూస్వామి చెరిసగం తీసుకోవాలి

జాతీయవాది హెచ్చరిక

కళా సంస్కృతులకు ప్రమాదం

కమ్యూనిస్టులపై దాడిని నిరసిస్తూ ముల్కరాజ్ ఆనంద్

పార్లమెంటరీ కార్యదర్శి లంచగొండితనం

సమగ్రవిచారణకై కమిటీ నియామకం

మాజీ సైనికుల సమావేశం

తెనాలిలో ఫిబ్రవరి 16 వ తేదీన

అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు

మహాసభకు తప్పక హాజరుకావాలి

కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారి ప్రకటన

మదరాసు, ఫిబ్రవరి 4

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కార్యదర్శి పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (యం. యల్. ఏ.) గారిలా ప్రకటిస్తున్నారు:

అఖిలభారత ట్రేడు యూనియను మహాసభ ఈ సంవత్సరం కలకత్తాలో ఫిబ్రవరి 16, 17, 18 తేదీలలో జరుగుతుంది. ఈ మహాసభ చాల ప్రాముఖ్య మయింది. దేశంలో నలుమూలల, కార్మికుల న్యాయమైన హక్కుల కొరకు సమ్మెలవెల్లువ ముంచుకొస్తూ వుంది. సామ్రాజ్య వాదుల స్వాతంత్ర్య పోరాటంలో అగ్రగామియైన కార్మిక వర్గాన్ని, ముఖ్యంగా విప్లవ ప్రజాసామ్యం నుండి వేరుచేసి, దెబ్బకొట్ట తీవ్రప్రయత్నం గావించుతున్నారు. స్వార్థపరులైన మిల్లు యజమానులు ఇందుకు దోహదమిస్తున్నారు. వీరితో దగ్గర సంబంధంగల [illegible] కాంగ్రెసు, ముస్లిం లీగు మంత్రి వర్గాలు, సామ్రాజ్య వాదులకు మిల్లు యజమానులకు [illegible] చేస్తున్నవి. తప్పలిత ముగదా చట్టాలు, 'ప్రజారక్షణ' చట్టాలు ఉపయోగించబడుతున్నవి.

[illegible] సామ్రాజ్యవాదులు, మిల్లు యజమానులు కార్మికవర్గంమీద దాడిసల్పుతూ [illegible] మిల్లు యజమానుల [illegible] సంఘం పేరుతో, [illegible], కార్మికవర్గంలో [illegible] అఖిలభారత [illegible] కాంగ్రెసును తమ జేబీ [illegible] ప్రయత్నాలు [illegible]

[illegible] సమ్మె, బట్టల మిల్లుల [illegible] గంటలు పొడిగించే [illegible], సామాన్య [illegible] పెంపుదల, కార్మి[illegible] ప్రజలమీద దేశ [illegible] ఆందోళన—మొదలైన ఎన్నో ప్రధాన [illegible] సమస్యలమీద నిర్ణయాలు తీసుకోవలసివుంది. అంతేగాక విచ్ఛిన్నకుల ప్రయత్నాలను అరికట్టి, కార్మికవర్గ ఐక్యతను కాపాడవలసివుంది. అందుచే ఆంధ్రదేశంనుండి సాధ్యమైనంత ఎక్కువమంది ప్రతినిధులు ఈ మహాసభకు హాజరుగావలసివుంది. మద్రాసు ప్రభుత్వం 'ప్రజారక్షణ' ఆర్డినెన్సు జారీచేయుటచే ట్రేడ్‌యూనియన్ ప్రముఖుల అరెస్టుచేయబడటమో, మహాసభకు హాజరుకాలేని పరిస్థితిలో ఉండటమో జరిగింది. అందుచే బాధ్యత సామాన్య సభ్యులమీద పడింది. వారు తప్పులకు వెరవక, ఏ యూనియను ప్రతినిధి ఆ యూనియన్‌లోని కార్మికులనుండి వసూలు చేసిమో లేక యూనియను పంపిస్తేనో తప్పక వెళ్ళి, మహాసభకు హాజరుగావాలి.

ప్రతినిధులు ఈ క్రింది విషయాలను గుర్తులో ఉంచుకోవాలి.

(1) ప్రతినిధి తన యూనియను అధ్యక్షుడో లేక కార్యదర్శియో లేక మరొక ఆఫీసు అధికారివద్దనుండియో తాను తెలిగేటు అయినట్లుగా సర్టిఫికెట్టు తీసుకు వెళ్ళాలి.

(2) ప్రతి యూనియను తన డెలిగేట్ల పేర్లను వెంటనే అఖిలభారత ట్రేడ్‌యూనియను ఆఫీసుకు టెలిగ్రాముద్వారా తెలియపరచాలి.

(3) అఫిలియేషను ఫీజు ఏ యూనియను అయినా కట్టకపోతే వెంటనే అఖిలభారత ట్రేడుయూనియను ఆఫీసుకు టెలిగ్రాఫు మనియార్డరుద్వారా పంపాలి.

(4) యం. యస్. యం. రైల్వే యూనియను కార్యదర్శి, ఆంధ్రరాష్ట్ర మున్సిపలు కార్మికసంఘ కార్యదర్శి అరెస్టు చేయబడటం వల్ల తెలిగేట్ల మొదలైన విషయాలను గూర్చి [illegible] రైల్వే [illegible] ప్రతినిధులను పంపాలి.

(5) తమిళనాడు మలబారునుండి ప్రతి[illegible] ఈ నెల మద్రాసులో 14 వ తేదీ రాత్రి బయలుదేరి కలకత్తా మెయిలులో ఎక్కుతారు. కనుక కామ్రేడ్సు ఎక్కడికక్కడ ఆ బండిలోనే ఎక్కి వారితో కలిసి పోవడం ఉచితం.

(6) కలకత్తాలో హిందూ - ముస్లిము మతద్వేషాలు హెచ్చుగా ఉన్నందున, చిత్తం వచ్చినచోటికిపోవడం ప్రమాదకరం. కనుక స్టేషనులో దిగగానే వాలంటీర్ల సహాయంతో నియమిత స్థలాలకు చేరుకోవాలి. ఏదైనా వినోదాలు చూడబోతే స్థానిక కామ్రేడును వెంటబెట్టుకు వెళ్ళాలి.

(7) ఎక్కడినుండి ఎంతమంది వెళ్ళేదీ ప్రజాశక్తి పత్రికకు వెంటనే టెలిగ్రాము ద్వారా తెలియపర్చాలి.

ఇండియాకు దక్షిణాఫ్రికా నాయకుల ప్రయాణం

అలహాబాదు, ఫిబ్రవరి 4

దక్షిణాఫ్రికా భారతీయ నాయకులయిన డాక్టరు నాయకర్ (నేటాల్ భారతీయ కాంగ్రెసు అధ్యక్షుడు), డాక్టరు దాదూ (ట్రాన్సువాల్ భారతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు) ఈ నెల 10 వ తేదీన ఇండియాకు బయలుదేరుతున్నారని ఏ. ఐ. సి. సి. కార్యాలయానికి దక్షిణాఫ్రికా సత్యాగ్రహ కౌన్సిల్‌వారు తంతి పంపారు. త్వరలో ఢిల్లీలో జరుగనున్న ఆసియా దేశాల మహాసభలో వీరు పాల్గొంటారు. ఆ తరువాత ఇండియా అంతటా సంచారం చేస్తారు.

వేరుశనగ ధర నిర్ణయం

ప్రభుత్వ అవకతవకలు

అనంతపురం, జనవరి 31

అనంతపురంజిల్లా కంగనిమల ఫిర్కా వేరుశనగ వుత్పత్తిదార్ల సమావేశం 25-1-47 న జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యులయిన శ్రీ టి. రాజశేఖరరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. ఇలాగే ముక్కపట్నంఫిర్కా [illegible] ఉత్పత్తిదార్ల సమావేశం శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. ఈ సమావేశాల్లో మద్రాసు ప్రభుత్వ ధరల కంట్రోలు వర్తకులకు లాభంగానూ, ఉత్పత్తిదారులైన రైతులను నష్టదాయకంగానూ వుంటున్నదనీ, ప్రభుత్వం వేరుశనగకాయకు నిర్ణయించిన ధర రైతాంగానికి మిక్కిలి నష్టదాయకమనీ పలువురు ఉపన్యసించారు. వేరుశనగకాయకు నిర్ణయించిన ధరను మార్పుచేసి కాయకు రైతు యింటివద్ద మణుగు 13 రు. 3 లు ధర నిర్ణయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

వేరుశనగ ఉత్పత్తిదార్ల సమావేశం

[illegible], జనవరి 30

26-1-47 తేదీ [illegible] ఫిర్కా వేరుశనగ ఉత్పత్తిదార్ల మహాసభ [illegible] పల్లెగ్రామంలో కలచేసి వెంకట్రామారెడ్డి జిల్లా ప్రముఖ కాంగ్రెసు నాయకుల అధ్యక్షత క్రింద దాదాపు 20 పల్లెల ప్రతినిధులతో, 300 మంది ప్రేక్షకులతోను బహిరంగసభ జరుపబడింది. సి. నాగేశ్వరరెడ్డి (తాలూకా కాంగ్రెసు కార్యదర్శి) పూల [illegible] సంజీవులుగార్లు ఉపన్యసించారు. తరువాత ఈ క్రింది తీర్మానాలు సభవారు ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించారు.

(1) వేరుశనగకాయకు మణుగు 13-0-0 ధర రైతు యింటిదగ్గర యిచ్చేటట్టు కంట్రోలు చేయాలని తీర్మానించి ప్రభుత్వానికి తెలిపినారు.

ఈనాందార్లు జమీందార్లు ఏకగోత్రీకులే

ఈనాముల రద్దుకు ఆందోళన చేయాలి

బెజవాడ, ఫిబ్రవరి 5

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యవర్గసభ్యులు వై. వి. కృష్ణారావుగారు యీ దిగువ ప్రకటన చేయుచున్నారు.

లెజిస్లేటివ్ కౌన్సిలులో జమీందారీ రద్దు తీర్మానంపై చర్చకు రివెన్యూమంత్రి [illegible] గారిచ్చిన జవాబు యీనాం రైతులపై పిడుగు లాగాపడింది. లక్షలాది ఈనాము రైతులు, ఈనాముల గురించి మంత్రివర్గ దృక్పథమేమిటో స్పష్టం చేయమనికోరినా, ఇంతకాలము ప్రభుత్వం మూగనోమువహించింది. చివరకు కరంతుగారు చావుకబురు చల్లగా చెప్పారు. ప్రకాశం కమిటీ ఈనాముల విషయమై ప్రత్యేకంగా పరిశీలించాలని సూచించింది. గానీ వాటికొరకై ప్రత్యేక బిల్లు తెస్తామన్నారు. అంటే 2300 ఈనాము గ్రామాలలో ప్రస్తుత చట్టాల ప్రకారం లక్షలాది రైతాంగం అనుభవిస్తున్న ఆక్రాయితీ హక్కులను ఊడబెరుకుతారన్నమాట. ఇంతకంటే వేరొక హైందం వుండబోదు. భూమిమీద హక్కు సాగుచేసే రైతుదేనని మన శాస్త్రాలు ఉద్ఘోషిస్తున్నాయి. ప్రకాశంకమిటీ కూడ జమీందారీలలో భూమిహక్కు రైతుదేనంది. కాని ఈనాందార్లపైగల పక్షపాత దృష్టితో ఆ కమిటీలోని అధిక సంఖ్యాకులు (మిగతావారి వాదనను త్రోసిపుచ్చి) యీనాములను పూర్తిగా జమీందారీలనుండి వేరుచేశారు. ఈవాదనను బలపర్చుకోవాలనే కాపుత్రయంకొద్దీ అసంబద్ధమైన లీగల్‌పాయింట్లు ఏవేవో చెప్పారు. ఈనాందార్లు, జమీందార్లు ఏకగోత్రీకులే. ఇద్దరిలో యెవరుగాని వ్యవసాయ ముఖమెరుగరు. ఏనాడూ మేడి చేతబట్టిన పాపాన పోలేదు. ఉభయులూ వ్యవసాయదారుని పీడించే మధ్య దళారులే. కరంతుగారే అన్నట్లు జమీందారీలలో కంటే యీనాం గ్రామాలలో రైతులు కిస్తుభారంవల్ల నలిగిపోతున్నారు. యెకరం 1 కి రు 80 లు కిస్తు కూడా యీనాం గ్రామాలలో వున్నాయి. ప్రభుత్వానికి, వ్యవసాయదారునికి మధ్యనున్న దళారులందరినీ తొలగిస్తామన్న కాంగ్రెసు మంత్రివర్గం లక్షలాది యీనాం రైతుల హక్కులను ఊడగొట్టజూడడం విచారకరం. రైతాంగం దీని నేమాత్రం సహించజాలదని సవినయంగా తెలియజేస్తున్నాను. ఈనాం రైతులందరూ నడుంబిగించాలి. కాంగ్రెసుమంత్రివర్గం జమీందారీలతోపాటు, యీనాములనుకూడా రద్దుచేయునట్లు తీవ్ర ఆందోళన చేయాలని కోరుతున్నాను.

గాంధీపెన్ను

పెండిపి. [illegible] ఇరిడియం. జర్మనీనుండి నేరుగావచ్చినవి. క్లిప్పుతో రు 10/-. బంగారం 14 కె నవంబరు రు 160/- అక్కరలేనిచో డబ్బువాపసు యివ్వబడును.

ఎ. వి. ఆశ్రమం, చికాకోల్.

ఆయుధ విసర్జనకు అమెరికా అడ్డంకులు

సోవియటు ప్రతినిధి విమర్శ

న్యూయార్కు, ఫిబ్రవరి 4

ఈ వేళ భద్రతాసంఘ సమావేశంలో ఆయుధ విసర్జనను గురించి చర్చ జరిగింది. ఆయుధ విసర్జనను ఆలస్యం చేయాలనే ఉద్దేశంతో అమెరికా ప్రతినిధి వారెన్ ఆస్టిన్ ఈ క్రింది సూచనలు చేశాడు:

1. ఆయుధ విసర్జన ఉపసంఘాన్ని కొనసాగనివ్వాలి.

2. ఈ ఉపసంఘంయొక్క బాధ్యతలను నిర్ణయించడానికి ఒక ప్రత్యేక కమిటీని నియమించాలి.

3. ఈ కమిటీ నియామకం అయిపోగానే పరమాణు ఉపసంఘ నివేదికపై చర్చ ప్రారంభించాలి.

ఈ సూచనలను చేస్తూ ఆస్టిన్ ఇలా అన్నాడు:

"మొదటి ప్రపంచ యుద్ధానంతరం ఇతర దేశాలు ఆయుధ విసర్జన చేయకుండానే అమెరికా ఆయుధ విసర్జన చేసింది. ఈసారి ఆ పొరపాటు చేయదలచుకోలేదు. సమిష్టి భద్రతకు అవసరమైన ఏర్పాట్లు జరిగాయి అన్న నమ్మకం కలిగిన నాడే మిత్రరాజ్యాలు ఆయుధ విసర్జనకు పూనుకోవాలి" అన్నాడు:

అటం కంట్రోలును గురించికూడా ఈ ధోరణిలోనే మాట్లాడాడు.

అనవసర కాలయాపనకూడదు

సోవియటు ప్రతినిధి గ్రోమికో ఇలా జవాబు చెప్పాడు:

"అమెరికా సూచనల్లో మొదటిది కొత్తది గాదు. సోవియటు ప్రభుత్వం డిసెంబరులోనే ఈ సూచన చేసింది.

"ఈ ఉపసంఘంయొక్క బాధ్యతను నిర్ణయించడానికి మరొక కమిటీని వేయడం అనవసరము. మిత్రరాజ్యసమితి మహాసభ తీర్మానాలే ఈ బాధ్యతను స్పష్టపరిచాయి. మరొక కమిటీని వేయడం ఆయుధ విసర్జన కార్యక్రమానికి ఆలస్యం కలిగిస్తుంది.

"పరమాణు ఉపసంఘ నివేదికపైవెంటనే చర్చ ప్రారంభించాలని అమెరికా కోరుతూంది. ఈ చర్చ భద్రతాసంఘ కార్యక్రమంలోఉంది. దానివంతువచ్చినప్పుడే అది జరుగుతుంది. ఈ తొందరపాటు అనవసరం.

"సమిష్టి భద్రతకుతగిన ఏర్పాట్లు జరిగాయన్న నమ్మకంకలిగిన తరువాతనే ఆయుధ విసర్జనకు పూనుకోవాలి అని అమెరికా ప్రతినిధి వాదన. ఈ వాదనలో అర్థంలేదు. మిత్రరాజ్యసమితి సభ్యులందరూ ఆయుధ విసర్జనకు అంగీకరించినప్పుడు, మరోవైపువారు దానిని భంగపరచడానికి యెవ్వరూ సిద్ధపడతారని ఊహించుకోవడంలో అర్థంలేదు.

"ప్రపంచ ప్రజలదృష్టి, ఈసందర్భంలో భద్రతాసంఘంపైనుంది. ఆయుధవిసర్జనను గురించి మిత్రరాజ్యసమితి మహాసభ చేసిన నిర్ణయాలను అమలు జరపడానికి ఈ సంఘ సిద్ధంగా పూనుకుంటుందో లేదో అని వారు ఎదురు చూస్తున్నారు," అనిచెప్పి గ్రోమికో ముగించాడు.

బ్రిటిష్ ప్రతినిధి అమెరికాను బలపరిచాడు. (చర్చ యింకా జరుగుతూంది.)

యోగా, కొన్ని స్వతంత్ర అధికారాలతో ఏర్పాటవాలనీ ఆ ఒడంబడిక.

ఈ ఒడంబడికను ఖాయపరుస్తూ సంతకాలు పెట్టడంకోసం డచ్చి ప్రభుత్వ రాయబారులు ఇటీవల ఇండొనీషియా వచ్చారు. కాని, వీరు సంతకాలు పెట్టకుండా, ఇప్పటి సంప్రతింపుల్లో పై ఒడంబడికకు తమ కనుకూలమైన వ్యాఖ్యానాలు చేయడం ప్రారంభించారు.

ఒడంబడిక భగ్నమయి, ఇండొనీషియావారు తిరిగి ప్రతిఘటన ప్రారంభిస్తే పూర్తిగా అణచివేయడానికి తగినంత మిలిటరీ బలాన్ని కూడబెట్టామని డచ్చి సైన్యాధిపతి దంభాలు కొడుతూ, ఇదే సమయంలో ఒక ప్రకటన చేశాడు.

డచ్చి సామ్రాజ్యవాదుల ఈ వైఖరి ఫలితంగా ఒడంబడికపై సంతకాలకు ఆటంకం కలుగుతూంది. ఇండొనీషియా ప్రతినిధులు సంప్రతింపులను అవి తేల్చకార్తా (ఇండొనీషియా అధ్యక్షుని కార్యస్థానం)కు విన్నవించారు.

ఇండొనీషియా ఒడంబడికకు డచ్చి ప్రతిబంధకాలు

బటేవియా, ఫిబ్రవరి 6

[illegible] నగరంలో ఇండొనీషియా ప్రజా ప్రభుత్వానికీ, డచ్చి ప్రభుత్వానికీ ఒక ఒడంబడిక కుదిరింది. డచ్చి ఈస్టుఇండీస్ దీవులూ, దక్షిణ అమెరికాపక్కనున్న డచ్చి దీవులూ, హాలెండు-అన్నీకలిసి 'నెదర్లాండ్స్-ఇండొనీషియా యూనియన్' అని ఏర్పడాలనీ, ఈ యూనియన్‌లో ఇండొనీషియా రిపబ్లిక్కూ, ఇతర ఇండొనీషియా దీవులూ కలిసి 'యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండొనీషి[illegible]

పాలస్తీనాలో మిలిటరీ బందోబస్తు

అమెరికాలో ఆందోళన

జెరూసలం, ఫిబ్రవరి 5

పాలస్తీనా ఒక సైనిక శిబిరంలాగా మారిపోతూంది. బ్రిటిష్ స్త్రీలను, పిల్లలను అక్కడనుండి పంపివేయడం ప్రారంభమయింది. బ్రిటిషువారు అదనపు సైనికులను పోలీసులను తెప్పిస్తున్నారు. వీరి వసతికోసం, జెరూసలంలో కొన్ని పేటలను ఖాళీ చేయిస్తున్నారు. ఈ విధంగా గత 48 గంటల్లో 1500 మంది యూదులను లేవగొట్టారు.

యూదు దౌర్జన్యవాదులను అణచడం విషయంలో బ్రిటిష్ అధికారులకు పూర్తి సహకారం ఇవ్వవలసిందనీ, దీనిని గురించి తమ వైఖరిని తేల్చుకోవడానికి వారంరోజుల వ్యవధి ఇస్తున్నామనీ బ్రిటిష్ అధికారులు 'యూదుజాతీయ సంస్థకు' మొన్ననొక తుది హెచ్చరికను పంపారు.

ఈచర్యలన్నీయూదులను మరింత ఆవేశపరిచి, పరిస్థితులను ఇంకా అధ్వాన్నం చేస్తాయనీ, కాబట్టి బ్రిటిష్ అధికారులు వీటిని మానుకోవాలనీ అమెరికాలో యూదు అభిమానవర్గాలు తీవ్ర ఆందోళన ప్రారంభించారు.

పంజాబులో ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా ప్రదర్శనలు, అరెస్టులు

లాహోరు, ఫిబ్రవరి 6

ఈరోజు లాహోరులో ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా బాలబాలికల ఊరేగింపు ఒకటి జరిగింది. బహిరంగసభ కూడ జరిగింది.

మయన్‌వాలీలో ఊరేగింపును పోలీసులు చెదరగొట్టారు. మంగామరిలోను, ఫిరోజ్‌పూరులోని ముస్లిం స్త్రీల ఊరేగింపులు జరిగాయి.

గుజరాన్‌వాలాలో [illegible]గురిని అరెస్టు చేశారు. సిమ్లాలో స్త్రీలు ఊరేగింపుజరిపారు. ఒవారలో 17 గురికి శిక్షచెప్పింతర్వాత వదిలివేశారు.

ప్రజాశక్తి చందా వివరాలు

సంవత్సరం చందా	రు. 24—0—0
అర్ధ సం॥ చందా	12—0—0
విడిపత్రిక	0—1—0
వారపత్రిక సం॥ చందా	8—0—0
వారపత్రిక	0—3—0

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada. Consulting Editor: M. Chandrasekhara [illegible]

END OF ISSUE